# అందరూ పోషకాహారాన్ని తీసుకోవాలి

**కలెక్టర్ వల్లూరు క్రాంతి**



పోషక ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

చౌటకూర్, ఏప్రిల్ 16: పోషక ఆహారం అనేది ప్రతీ ఒక్కరికీ ఎంతో అవసరమని, గర్భస్థ శిశువుకు పోషకాహార లోపం లేకుండా చూడాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. మండలంలోని శివంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన పోషక పక్షం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, పోషక ఆహార పదార్థాల స్టాళ్లను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ శిశు నుంచే ఎలాంటి పోషకాహార లోపాలు లేకుండా చూడాలన్నారు. పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ప్రతి నెలలో రెండు, నాల్గో శుక్రవారాల్లో తల్లికి, కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, డీడబ్ల్యూవో లలిత కుమారి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వసంత కుమారి, డీఈవో వెంకటేశ్వర్లు, ఆర్డీవో పాండు, తహసీల్దార్ అనుదీప్, ఎంపీడీవో శంకర్, ఆర్‌ఐ మల్లంరాజు, సీడీపీవోలు ప్రియాంక, జయరాం నాయక్ పాల్గొన్నారు.

## జేఎన్టీయూలో కొనసాగుతున్న టెక్నో ఫెస్ట్



రేస్ కార్‌ను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

చౌటకూర్, ఏప్రిల్ 16 : మండలంలోని సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో రెండో రోజు బుధవారం టెక్నో ఫెస్ట్ ఉత్సవాలు ఘనంగా కొనసాగాయి. ఉత్సవాలను పురస్కరించుకొని కళాశాల ఆవరణ అంతా పండుగ వాతావరణం నెలకొన్నది. విద్యార్థులు తమ తమ విభాగాలకు సంబంధించిన ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ జి.నరసింహ, వైస్ ప్రిన్సిపాల్ రాఘవేందర్‌రావు, ప్రొఫెసర్ రజనేష్, జోషీలు ఆయా విభాగాల్లో తిరుగుతూ పరిశీలించారు. గురువారం నిర్వహించనున్న ముగింపు వేడుకలకు జేఎన్టీయూ వైస్ చాన్సలర్ కిషన్ కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

## ఇనుప చువ్వలేని రథం..



రథంపై శిఖరాన్ని ప్రతిష్ఠిస్తున్న భక్తులు

కంగ్టి, ఏప్రిల్ 16 : చాలాచోట్ల జరిగే ఆధ్యాత్మిక ఉత్సవాలు దేవాలయాల్లో జరిగే రథోత్సవాల్లో కట్టెతో పాటు ఇనుప చువ్వలు ఉపయోగించి రథాన్ని తయ్యా రు చేసి ఊరేగించడం చూస్తుంటాం. అలాకాకుండా 108 కట్టెలతో ఎలాంటి ఇనువ చువ్వను ఉపయోగించకుం డా ప్రతిసంవత్సరం రథా న్ని తయ్యారుచేసి రథోత్సవం జరపడం అనవాయితీగా వస్తుంది. కంగ్టి సిద్ధేశ్వరాలయ జాతర ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నాలుగు రోజులు జరిగే ఉత్సవాల్లో 18న ఉత్సవ మూర్తుల రథం వరకు ఊరేగింపు చేపట్టిన తర్వాత రథం ఆవరణలో ఏర్పాటు చేసిన అగ్నిగుండ ప్రవేశం ఉంటుందని ఆలయ చైర్మన్ దారం వెంకటేశం గుప్తా, ఈవో శివరుద్రప్ప తెలిపారు.

## నక్కవాగు కాలుష్యాన్ని అరికట్టాలి



మంజీరా నదిలో పేరుకు పోయిన గుర్రపు డెక్కను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

చౌటకూర్, ఏప్రిల్ 16 : మంజీరా నదిలో నక్కవాగు కాలుష్యాన్ని అరికట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అతిమేల మాణిక్యం డిమాండ్ చేశారు. మండల పరిధిలోని లింగంపల్లి గ్రామ శివారులోని మంజీరా నదిలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను ఇతర సీపీఎం నాయకులు, గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. అనంతరం మంజీర నది వద్ద కాలుష్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసం మంజీరానదిని కాపాడుకోవాలంటే నక్కవాగు కాలుష్యపు జలాలను రాకుండా అడ్డుకోవాలని సూచించారు. మంజీరా నదిలోకి నక్కవాగు జలాలు కలువకుండా అడ్డుకోవాలని లేని పక్షంలో సీపీఎం అధ్వర్యంలో జిల్లా వ్యా ప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. సీపీఎం నాయకులు సాయిలు, విద్యాసాగర్, రాజు, శ్రీహరి, కృష్ణ, మల్లేశం, సదానందరం పాల్గొన్నారు.

## నాయకుల పాదయాత్ర



పాదయాత్రగా బయలుదేరిన నాయకులు

జహీరాబాద్, ఏప్రిల్ 16 : ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్‌ఎస్ రజతోత్సవ బహిరంగ సభ విజయవంతం కావాలని కోరుతూ జహీరాబాద్ మాజీ కౌన్సిలర్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు నామ రవికిరణ్ ఆధ్వర్యంలో న్యాల్‌కల్ మండలం రేజింతల్ సిద్ధి వినాయక మందిరానికి పాదయాత్ర చేపట్టారు. బుధవారం సంకటహర చతుర్థిని పురస్కరించుకొని తెల్లావారుజామున జహీరాబాద్ పట్టణంలోని భవానీ మందిర్ నుంచి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న రేజింతల్ సిద్ధివినాయకుని ఆలయం వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఆలయానికి చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ఆలయాల మీద ఒట్టు పెట్టి రైతన్నలకు సంపూర్ణ రుణమాఫీ చేస్తామని చెప్పి వారికి మోసం చేశారు. పాదయాత్రలో న్యాల్‌కల్ మండల అధ్యక్షుడు రవీందర్, నాయకులు రాజ్‌కుమార్, ఎంఆర్ ప్రవీణ్ కుమార్, తులసీదాస్ గుప్తా, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీఎన్జీవో భవనానికి భూమిపూజ



టీఎన్జీవో యూనియన్ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న నేతలు

కలెక్టరేట్ ఏప్రిల్ 16 : జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సంగారెడ్డిలోని బైపాస్ రోడ్డులో బుధవారం టీఎన్జీవో నూతన భవన నిర్మాణానికి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్, జిల్లా అధ్యక్షుడు జావెద్ అలీ భూమిపూజ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో టీఎన్జీవో యూనియన్ భవన నిర్మాణానికి స్థలం కేటాయిస్తూ జారీ చేసిన పత్రాలను రెవెన్యూ అధికారులు టీఎన్జీవో నాయకులకు అందజేశారు. యూనియన్ నాయకులు రవి, శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, నిర్మల రాజకుమారి, వెంకటేశం, ప్రమోద్, చంద్ర శ్రీనివాస్, నర్సిం హులు, భాస్కర్, షకీల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరు తహసీల్‌ను తనిఖీ చేసిన ఆర్డీవో

పటాన్‌చెరు, ఏప్రిల్ 16 : రెవెన్యూలో ఉన్న సమస్యలు పరిష్కారానికి అధికారులు కృషి చేయలని సంగారెడ్డి ఆర్డీవో రవీందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం పటాన్‌చెరు తహసీల్‌ను ఆర్డీవో రవీందర్‌రెడ్డి తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న భూ భారతి చట్టాన్ని సక్రమంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో కొత్త చట్టంపై ప్రజలకు అవగాహన కలిపించాలని కోరారు. సమావేశంలో తహసీల్దార్ రంగారావుతో పాటు అధికారులు ఉన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**



ఇస్మాయిల్‌ఖాన్‌పేట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

కంది, ఏప్రిల్ 16 : ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం సంగారెడ్డి మండలం ఇస్మాయిల్‌ఖాన్‌పేట్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మానిక్యం, సీడీసీ మాజీ చైర్మన్ కాసాల బుచ్చిరెడి, మాజీ జడ్పీటీసీ కొండల్‌రెడ్డి, నాయకులు మనోహర్ గౌడ్, రఘు పాల్గొన్నారు.

**జిన్నారంలో..**

జిన్నారం, ఏప్రిల్ 16 : జిన్నారం మండల కేంద్రంతో పాటు ఊట్ల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఐకేపీ ఏపీఎం నరేందర్, మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేశ్, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, వడ్డే కృష్ణ, సీసీలు సుజాత, బేబీ, రైతులు పాల్గొన్నారు.

**గుమ్మడిదలలో..**

గుమ్మడిదల, ఏప్రిల్16 : మండల వ్యాప్తంగా ఆరు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్, ఐకేపీ అధికారులు ప్రారంభించారు. గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో ని రైతు వేదిక వద్ద మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రావు, పీఏసీఎస్ సీఈవో లచ్చిరాం నాయక్, ఐకేపీ ఏపీఎం శివకుమార్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ముందుగా గుమ్మడిదలలో పీఏసీఎస్ సీఈవో లచ్చిరాం నాయక్, డైరెక్టర్లు,ఆత్మకమి టీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, రైతులు కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కానుకుంట, రాంరెడ్డిబావి, నల్లవల్లి, కొత్తపల్లి, అన్నారం గ్రామాల్లో ధ్యానం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.



జిన్నారంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్



గుమ్మడిదల రైతు వేదిక వద్ద వ్యవసాయ, పీఏసీఎస్, ఐకేపీ అధికారులతో రైతులు

## ఇంటికే కల్యాణలక్ష్మి చెక్కులు



మల్లారెడ్డిపేటలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఆర్‌ఐ సుభాశ్



మల్లారెడ్డిపేటలో కల్యాణ లక్ష్మిచెక్కులు అందజేస్తున్న మాజీ సర్పంచ్

మునిపల్లి,ఏప్రిల్ 16 : బీఆర్‌ఎస్ వాళ్లమనే కల్యాణలక్ష్మి చెక్కులు ఇవ్వ లేదా అని శీర్షిక బుధవారం 'నమస్తే తెలంగాణ'లో వచ్చిన కథనానికి మునిపల్లి రెవెన్యూ అధికారులు స్పందించి బుధవారం మండలంలోని మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన కల్యాణ లక్ష్మి లబ్ధిదారుల ఇంటికి వద్దకు రెవెన్యూ అధికారులు వెళ్లి కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ మంగళవారం కల్యాణలక్ష్మి చెక్కులు ఇస్తామని మమ్మల్ని మునిపల్లికి పిలిపించి చెక్కులు ఇవ్వకుండానే ఇంటికి పంపించినట్లు తెలిపారు. సమస్యలను 'నమస్తే తె లంగాణ' దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఝరాసంగం పోలీస్ స్టేషన్ తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ పారితోష్ పంకజ్

ఝరాసంగం, ఏప్రిల్ 16 : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను బుధవారం ఎస్పీ పారితోష్ పంకజ్ సందర్శించారు. ఈ సందర్భంగా నేర విషయాలు, స్టేషన్ రికార్డులను పరిశీలించి స్థానిక ఎస్సై నరేశ్, సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాలను గురించి అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆయన వెంట జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, రూరల్ సీఐ జక్కుల హనుమంత్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పుస్తె మట్టెలు అందజేత



పుస్తె మెట్టెలు అందజేస్తున్న మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్

జిన్నారం, ఏప్రిల్ 16 : పేదింటి ఆడబిడ్డల పెండ్లిలకు అండగా నిలుస్తూ జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ పుస్తె మట్టెలు బహూకరించారు. జిన్నారం మండలం వావిలాల గ్రామానికి చెందిన బాగానీ లింగం ఇద్దరు కుమార్తెల వివాహాలకు మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ పుస్తె మట్టెలు అందించారు. ఆడబిడ్డల పెండ్లిళ్లు తల్లిదండ్రులకు భారం కాకూడదని తోచిన సహాయాన్ని అందించనున్నట్లు మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కరుణాకర్ గౌడ్, వెంకటేశ్, ప్రవీణ్, రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మోస్తరు వర్షం



కవేలిలో కురుస్తున్న వర్షం

కోహీర్, ఏప్రిల్ 16 : మండలంలోని కవేలి, కొత్తూర్, చింతల్‌ఘాట్, దిగ్వాల్, తదితర గ్రామాల్లో బుధవారం సాయంత్రం మోస్తరు వర్షం కురిసింది. పంటలు చేతికి వచ్చే సమయంలో ఈదరు గాలులతో కూడిన వర్షాలు పడితే తాము ఆర్థికంగా నష్టపోవాల్సి ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి

అందోల్, ఏప్రిల్ 16 : రేపు(శుక్రవారం) బూత్కుర్‌లో నిర్వహించనున్న అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా దళిత సంఘాల అధ్యక్షుడు దేవరాజ్ పిలుపునిచ్చా రు. బుధవారం జోగిపేటలో మాట్లాడుతూ బూత్కుర్‌లో నిర్వహించనున్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్సీ గొరటి వెంకన్న, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ రాష్ట్ర, జిల్లా దళిత సంఘాల నాయకులు హాజరవుతారని పెద్ద సంఖ్యలో దళిత సంఘాల నాయకులు హాజరుకావాలన్నారు.

## అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

అందోల్, ఏప్రిల్ 16 : అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతిచెందిన సంఘటన జోగిపేటలో బుధవారం జరిగింది. మృతికి సంబంధించి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జోగిపేటకు చెందిన ఎండీ యాదుల్ (45) పట్టణంలోని ఓ వైన్స్ పర్మిట్ రూమ్‌లో మద్యం సేవించాడు. కొద్దిసేపటి తర్వాత అక్కడే కుప్పకూలి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం రావడంతో వారు వైన్ వద్దకు వెళ్లి మృతదేహాన్ని జోగిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పాండు తెలిపారు. కాగా వైన్స్‌లో కల్తీమద్యం సేవించడంతోనే యాదుల్ మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు.

## బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందజేత

జిన్నారం, ఏప్రిల్ 16 : పరిశ్రమలో పని చేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన ఓ కార్మికుడి కుటుంబానికి స్థానిక నాయకులు అండగా నిలిచారు. ఐడీఏ బొల్లారం పారిశ్రామిక వాడలోని ఎమ్ఎస్ఎన్ పరిశ్రమలో శంకర్ రెడ్డి (32) కార్మికుడు పనిచేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందాడు. దీంతో కార్మికుడి కుటుంబానికి అండగా నిలుస్తూ స్థానిక నాయకులు, సంఘ సేవకులు ఆనంద్ కృష్ణా రెడ్డి, రవీందర్ రెడ్డి పరిశ్రమ యాజమాన్యంతో చర్చించారు. ఈ మేరకు యజమాన్యాన్ని ఒప్పించి రూ.15 లక్షల నష్టపరిహారాన్ని మృతుడి భార్య సోనియాకు చెక్కు రూపంలో బుధవారం అందజేశారు.

## సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

జిన్నారం, ఏప్రిల్ 16 : సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని బొల్లారం సీఐ రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం బొల్లారం పారిశ్రామిక వాడలోని ఎంఎస్ఎన్ పరిశ్రమలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎస్సైలు దశరథ్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులకు బహుమతులు



బహుమతులను పొందిన గురుకుల విద్యార్థులు

కోహీర్, ఏప్రిల్16 : మండలంలోని దిగ్వాల్ (న్యాల్‌కల్) సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన 33 మం ది విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీల్లో బహుమతులను సాధించారు. ముంబయికి చెందిన ది డ్రీమ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రంగోత్సవ్ పో టీల్లో 20 మంది విద్యార్థులు బహుమతులను పొందారు. 22 మంది విద్యార్థులకు అంతర్జాతీయ మెడల్ అందుకున్నారు. మరో నలుగురు కన్సోలేషన్ బహుమతిని అందుకున్నారు. ప్రిన్సిపాల్ రాములుకు సర్కిల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు, చిత్రకళ ఉపాధ్యాయుడు ప్రసాద్‌కు ఆర్ట్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డును అం దుకున్నారు. బహుమతులు పొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రాములు, ఆర్ట్ టీచర్ ప్రసాద్ బుధవారం అభినందించారు.

## చలివేంద్రం ప్రారంభం



కానుకుంటలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సుధాకర్, మండల నాయకులు

గుమ్మడిదల, ఏప్రిల్16 : మండలంలోని కానుకుంట గ్రామానికి చెందిన పోతరాజు సుధాకర్ తల్లిదండ్రులు పోతరాజు నర్సమ్మ, బాలనర్సయ్య జ్ఞాపకార్థం బుధవారం గ్రామంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మండల నాయకులు పుట్టనర్సింగ్‌రావు, జయశంకర్ గౌడ్, నరేందర్‌రెడ్డి, భిక్షపతి, మహిపాల్ రెడ్డి, అంజత్‌ఖాన్, బేకునీలమ్మ తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు.

## అనారోగ్యంతో బీఆర్‌ఎస్ బీసీసెల్ మండలాధ్యక్షుడు మృతి



రాంచందర్‌నాయి(ఫైల్)

గుమ్మడిదల, ఏప్రిల్16 : గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షుడు తొలిచుక్క రాంచందర్‌నాయి బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పార్టీ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, మంద భాస్కర్‌రెడ్డి, ఆంజనేయులు యాదవ్, మా జీ సర్పంచ్ చిమ్ముల నర్సింహారెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

## డంపింగ్‌యార్డుకు వ్యతిరేకంగా వినతులు



గుమ్మడిదల తహసీల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణలో అభ్యంతరాలను తెలియజేస్తున్న బొంతపల్లి గ్రామస్తులు

గుమ్మడిదల, ఏప్రిల్ 16 : ప్యారానగర్ డంపింగ్‌యార్డు వద్దంటూ స్థానిక గ్రామాల ప్రజలు తహసీల్దార్‌కు అర్జీలు అందేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్యారానగర్ సమీపంలో జీహెచ్ఎంసీ చే ఏర్పాటు చేస్తున్న డంపింగ్‌యార్డు (ఎంఎస్ డబ్ల్యూ)కు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వడంతో ఇక్కడి గ్రామాల ప్రజలు ప్రజాభిప్రాయం లేకుండా డంపింగ్‌యార్డు ఏర్పాటు చేయడం అన్యాయమని రిలే నిరాహారదీక్షలు, ఆందోళనలు, నిరసనలు చేస్తున్నారు. దీంతో జిల్లా యంత్రాంగం ఈ నెల 3న నల్లవల్లి గ్రామ పంచాయతీలో ప్రజల అభ్యంతరాలను 15 రోజుల్లో తెలియజేయాలని నోటీసు అతికించారు. నల్లవల్లి, కొత్తపల్లి, గుమ్మడిదల, ప్యారానగర్ గ్రామాల ప్రజలు తమ అభ్యంతరాలు తెలియజేసిన విషయం తెలిసిందే. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి గ్రామ ప్రజలు గుమ్మడిదల తహసీల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కౌం టర్లలో అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి డంపింగ్‌యార్డు వద్దంటూ తమ అభ్యంతరాలను తెలియజేశారు. మాజీ సర్పంచ్ ఆలేటి నవీనాశ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, జేఏసీ నాయకులు సంయుక్తంగా కలిసి మహిళలు కౌంటర్లలో డంపింగ్‌యార్డుకు వ్యతిరేకంగా వినతి పత్రాలను తహసీల్దార్ పరమేశమ్‌కు సమర్పించారు. గురువారం చివరి రోజు కావడం వల్ల మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వచ్చి ప్రజాభిప్రాయాన్ని తెలియజేయాలని జేఏసీ అధ్యక్షుడు చిమ్ముల జైపాల్‌రెడ్డి పిలుపు నిచ్చారు. డంపింగ్‌యార్డుకు వ్యతిరేకంగా గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహారదీక్ష 71వ రోజుకు చేరుకుంది.


## కంకోల్ డెక్కన్ టోల్ వేస్‌కు అవార్డు



రజత అవార్డుతో కంకోల్ టోల్ ప్లాజా మేనేజర్‌తో టోల్ ప్లాజా బృందం

మునిపల్లి, ఏప్రిల్ 16 : గ్రీన్ హై వేస్ కేటగిరిలో మండలంలోని కంకోల్ గ్రామ శివారులోని ముంబయి జాతీయ రహదారిపై గల డెక్కన్ టోల్‌వేస్ లిమిటెడ్ (డీపీఎల్)కు రజత అవార్డు దక్కిందని కంకోల్ డెక్కన్ టోల్ వేస్ మేనేజర్ రాజేశ్ ప్రభాకర్ విచారే తెలిపారు. బుధవారం మండలంలోని కంకోల్ డెక్కన్ టోల్‌ప్లాజాలో మేనేజర్ స్థానిక విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ హైవే వెంబడి పచ్చదనం, పునరుత్పాదక ఇంధన సృష్టి, నీటి సేకరణ, వినూత్న మొక్కలు నాటడం, నీటి నిర్వహణ పద్ధతులపై అసాధారణమైన కృషికి డెక్కన్ టోల్‌వేస్ లిమిటేడ్ జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చినట్లు తెలిపారు. కంకోల్ టోల్‌ప్లాజా సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



స్టేషనరీ పంపిణీ చేస్తున్న అధికారి వెంకటేశం

జిన్నారం, ఏప్రిల్ 16 మండలంలోని సోలక్పల్లిలో సర్వ శిక్ష అభియాన్ సెక్టోరియల్ అధికారి వెంకటేశం బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఎంఈవో కుమారస్వామితో కలిసి గ్రామ సమీపంలోని ఇటుక బట్టీలను సందర్శించి కార్మికుల పిల్లలకు నోట్‌బుక్స్,స్టేషనరీ అందజేశారు.

## భూముల కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు

**ఆర్డీవో రవీందర్ రెడ్డి**



రికార్డులను పరిశీలిసుతున్న ఆర్డీవో రవీందర్ రెడ్డి

అమీన్‌పూర్, ఏప్రిల్ 16 : అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ భూముల్లో ఎవరైనా కబ్జాలకు పాల్పడితే సహించేది లేదని సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం అమీన్‌పూర్ తహసీల్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అమీన్‌పూర్ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకటస్వామికి అమీన్‌పూర్ పరిస్థితిలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు రఘునాథ్ రెడ్డి, శ్రీమాన్ రాజ్, అధికారులు ఉన్నారు.

**కోహీర్‌లో..**

కోహీర్, ఏప్రిల్ 16 : చెరువు భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నీటిపారుదల శాఖ డీఈఈ జనార్దన్ రావు హెచ్చరించారు. బుధవారం మండలంలోని దిగ్వాల్ గ్రామ గొల్లకుంట చెరువు వద్ద కబ్జా చేసిన వ్యక్తులకు అవగాహన కల్పించారు. కబ్జా చేసిన కట్టడాలను జేసీబీతో కూల్చివేశారు. చెరువు ప్రాంతంలో మరోసారి ఎలాంటి నిర్మాణాలు చేపట్టొద్దని సూచించారు. ఆయన వెంట ఏఈ రవీందర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, ఆర్‌ఐ సత్యనారాయణ, నర్సింహులు, నాగేశ్, త దితరులు ఉన్నారు.

## అగ్నిప్రమాదాలపై అవగాహన

సదాశివపేట, ఏప్రిల్ 16 : అగ్ని ప్రమాదాలపై జాగ్రత్తగా ఉండాలని అగ్నిమాపక అధికారి భిక్షపతి ప్రజలకు సూచించారు. బుధవారం అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా డబుల్‌బెడ్‌రూమ్ కాలనీలో ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మెన్ మునాఫ్, సిబ్బంది సాయికుమార్, తయూబ్, చైతన్య కుమార్, నరేశ్ రెడ్డి, సురేశ్ రెడ్డి, నవీన్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాడి ఫ్రీజర్ అందజేత

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 16: సిద్దిపేట అలయన్స్ క్లబ్ సహకారంతో చేర్యాల హిందూ వైకుంఠధామానికి బుధవారం శవపేటిక (బాడి ఫ్రీజర్) అందజేశారు. ఈ సందర్భంగా అలయన్స్ క్లబ్ గవర్నర్ గందె ఈశ్వర్ చరణ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు క్లబ్ పరంగా మూడు బాడి ఫ్రిజర్లు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు లక్ష్మీనారాయణ,పెద్ది వైకుంఠం, ఆత్మరాములు, సోమ వనజశి వకుమార్, రేణుకాలక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను కలిసిన బీఆర్‌ఎస్ నేతలు



కంది తహసీల్దార్ ఆశాజ్యోతికి పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కంది, ఏప్రిల్ 16 : కంది మండల తహసీల్దార్ ఆశాజ్యోతిని బుధవారం బీఆర్‌ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల కంది నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టడంపై ఆమెను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. బీఆర్‌ఎస్ మైనార్టీ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఖాజా ఖాన్, మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ హైదర్ అలీ ఉన్నారు.

## హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

కొండాపూర్, ఏప్రిల్16 : మండల కేంద్రంలో బుధవారం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కార్యకర్త ఏర్పాటుచేసుకున్న హోటల్‌ను ప్రారంభించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు మాణిక్యం, బుచ్చిరెడ్డి, మల్లాగౌడ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు విఠల్, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు రుక్మోద్దీన్ ఉన్నారు.

**NOTICE**

**BEFORE THE HON'BLE LABOUR COURT-II : AT HYDERABAD**
**I.A.No. 9 of 2024 and I.A.No. 36 of 2024 In I.D.No. 15 of 2022**

**Between:**
Sri P.D. Sudheer, Rep.by its General Secretary of Sai Surface Coating Technologies Employees Union, Sangareddy Dist. ...Petitioner
**And**
The Management of M/s Sai Surface Coating Technologies, IDA, Pashmailaram (V), Patancheru (M), Medak District-502 307 and another ...Respondents

To
The Management of M/s Sai Surface Coating Technologies, IDA, Pashmailaram (V), Patancheru (M), Medak District-502 307.

Take notice that in the I.D.No. 15 of 2022 the petitioner has filed the I.A.No. 9 of 2024 and I.A.No. 36 of 2024 and the same is posted to 25-04-2025 for your appearance and counter if any, failing to appear, the court will proceed further by set you ex-parte, without any further notice.

//BY ORDER OF THE HON'BLE LABOUR COURT-II, HYDERABAD//
**M.GOVIND, Advocate**
Off: 3-4-206/2, Lingampally, Kachiguda, Hyderabad-27,
**Mob: 7095348348.**